ప్రజాశక్తి
ఆదివారం 31 డిసెంబర్ 2023
5
అల్లూరి సీతారామరాజు



కుష్టు వ్యాధి సర్వేపై ఆరా

ప్రజాశక్తి- పెదబయలు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అల్లూరి జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వరరావు శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిం చారు. కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వే పై స్థానిక అధికారులను అడిగి తెలుసుకొన్నారు. క్షయ వ్యాధి గ్రాస్తులు ఎంతమంది నమోద య్యారని, వాటి నివారణకు చర్యలు తీసుకునే చర్యలపై అడిగి తెలుసుకున్నారు. వచ్చేనెల 2 నుండి చేపట్టే జెఎఎస్ రెండవ విడత కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు సత్యశ్రీ, ఎంపీ హెచ్ఈఓ జర్ర వెంకటరావు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

సచివాలయాల వద్ద ఆందోళనలు

-సిబ్బందికి వినతిపత్రాలు అందజేత -19వ రోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



అరకులోయలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె శనివారం 18వ రోజుకు చేరింది. సచివాలయాల వద్ద అంగన్‌వాడీలు ఆందోళనలు చేపట్టారు. సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు.

అరకులోయ రూరల్:మహిళ సాధికార అంటే ఇదేనా అని సిపిఎం అల్లూరు జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం అరకులోయలో అంగన్వాడిలు చేపట్టిన సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన మాట ప్రకారం జీతాలు పెంచమంటే అధికారులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. చింతపల్లి పర్యటనలో సిఎం గిరిజన అభివృద్ధి కోసం ఒక్క మాట కూడా మాట్లాడలేదని కార్పొరేట్‌ల కోసం బై జ్యూస్ ప్రచారానికి చింతపల్లి వచ్చారన్నారు.అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు దురియ నాగమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ:అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీఎన్టీయూసీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.స్వామి విమర్శించారు. డుంబ్రిగుడలో అంగన్వాడీల సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావాన్ని శనివారం ప్రకటించారు. అంగన్వాడీ కార్యకర్తలు చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.అంగన్వాడీ కార్యకర్తల మండల అధ్యక్షురాలు కొండమ్మ, కార్యదర్శులు సత్యావతి, పవిత్ర పాల్గొన్నారు.

పెదబయలు :మండల కేంద్రం, సీతగుంట సచివాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా నాయకురాలు టి రాజమ్మ మాట్లాడుతూ, జనవరి 3న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగని ధర్మానపడాల్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ, సుశీల, గంగమ్మ, శాంతి, వరహాలమ్మ, దేవి, పద్మ పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు:మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ చేస్తూ నినాదాలు చేపట్టారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మండల (సీఐటీయూ) యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కాంతమ్మ, ఎస్.ఈశ్వరమ్మ, సీఐటీయూ మండల కార్యదర్శి కె.శంకర్‌రావు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర.త్రినాథ్, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కె.నర్సయ్య, బి.సత్యవతి, మౌకమ్మ, సుజాత, భవాని, దేవి, కళ, చిలకమ్మ పాల్గొన్నారు.

హుకుంపేట:అంగన్వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో హుకుంపేట సచివాలయం సిబ్బందికి వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు టీ.కృష్ణ వేణి, అప్పలకొండమ్మలు, సిఐటియు యూనియన్ నాయకులు టి.అప్పలకొండ పడాల్, సిపిఎం మండల కార్యదర్శి, మెరకచింత మాజీ సర్పంచ్ వలసనైని లక్ష్మణ్‌రావు, స్టెమ్స్ ప్రతినిధులు కిల్లో దయానిధి, తూబూరు కోటిబాబు, మజ్జి సింహాచలం, ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్సులు పాంగి సోమన్న, తాపుల కృష్ణా రావు పాల్గొన్నారు.

అరకు ఎంపీ మాధవికి వినతిపత్రం ..

పాడేరు: అంగన్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద నిరసన దీక్షలో వినూత్న నిరసన కార్యక్రమాల్ని నిర్వహించారు. పాడేరులోని గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పాడేరు ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి, ఎంపీడీఓ సాయి నవీన్ కు అంగన్వాడి వర్కర్లు వినతిపత్రం ఇచ్చారు ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించే విధంగా కషి చేయాలని కార్యకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, చిన్నారి, ఇంద్ర, విజయ, అంబిక, లక్ష్మి, పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న ధర్నాలో పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ జనసేన నాయకుడు గంగులోయ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిల బెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లి:చింతపల్లిలో అంగన్వాడీల సమ్మెకు గిరిజన సంఘం, ఆశ, సిహెచ్చబ్యులు, మధ్యాహ్నం భోజనం కార్మికులు మద్దతు తెలిపారు. భారీ ర్యాలీ నిర్వహిస్తూ సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని నినాదాలు చేశారు.మండల కేంద్రంలోని సచివాలయం సెక్రటరీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ మాట్లాడుతూ, అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని, లేని పక్షంలో భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పతనం కావడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, ఎర్ర బొమ్మల పంచాయితీ ఎంపీటీసీ సిగ్గే సత్తిబాబు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు పసుపులేటి లక్ష్మి, కిముడు జ్యోతి, ఆశ వర్కర్లు జిల్లా కమిటీ సభ్యురాలు బోనంగి చెల్లాయమ్మ, కొండమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

చింతూరు: సమస్యలు పరిష్కారం చేయాలని సచివాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తు శుద్ధి లేదని, అంగన్వాడీలపై బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. అనంతరం పంచాయితీ సెక్రెటరీ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సవలం వెంకటరమణ, జయ, వసంత, కనకదుర్గ, రాములమ్మ, నూకరత్నం, దుర్గ, లలిత, చిట్టమ్మ, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విఆర్.పురం : అంగన్వాడీ వర్కర్లు 19వ రోజు శనివారం రేఖపల్లి జంక్షన్ వద్దనున్న దీక్షా శిబిరం నుండి రేఖపల్లి గ్రామ సచివాలయం వరకు ర్యాలీ చేసి, అక్కడ ధర్నా నిర్వహించారు. అనంతరం రేఖపల్లి గ్రామ సచివాలయ సెక్రెటరీ శివ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పూనం సత్యనారాయణ, యూనియన్ నాయకులు సున్నం రంగమ్మ, నాగమణి, రాజేశ్వరి పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా 19వ రోజు దీక్షలు కొనసాగించిన అంగన్వాడీలు, సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి, వినతిపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు టి శ్రీను, ఎల్ సత్యవతి, నూక రత్నం, కె లక్ష్మి, చిన్నమ్మలు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ ,రాధ పాల్గొన్నారు.

రంపచోడవరం : అంగన్వాడీలు శనివారం సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టి, సచివాలయ సెక్రటరీలకు వినతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె రామలక్ష్మి, అంగన్వాడి నాయకులు రమణమ్మ, ఎం.సత్యవేణి, మంగాయమ్మ పాల్గొన్నారు.

సీలేరు : జీకే వీధి మండలంలో అంగన్వాడీల ఆందోళన 19వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ అప్పలనరస, జి.సత్యనారాయణ, సిపిఐ నాయకులు సత్యనారాయణ, అంగన్వాడీలు బోడేశ్వరి భవాని, చిరంజీవి, యశోద వెంకటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ముచంగిపుట్టులో వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు, అంగన్‌వాడీలు



సీలేరులో...

మాజీ ఎమ్మెల్యే మద్దతు

కొయ్యూరు : మండల కేంద్రంలో 19 రోజులుగా దీక్ష చేస్తున్న అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అలాగే అంగన్వాడీలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి మండల కేంద్రంలోని సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఖాళీ బకెట్లో నెత్తిమీద పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్ సూరిబాబు,. సిపిఐ నాయకుడు ఇరువాడ దేవుడు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

- ఎస్పీ తుహిన్ సిన్హా



మాట్లాడుతున్న ఎస్‌పి తుహిన్‌సిన్హా

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి జిల్లాలో గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించి, నియంత్రణ చర్యలు చేపట్టగలిగామని ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు. శనివారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా పోలీస్ నిర్వర్తించిన లక్ష్యాలపై 2023 ప్రోగ్రెస్‌ను నివేదించారు. ఈ సంవత్సరం లో గంజాయి సంబందించి 266 కేసులు నమోదు చేశామని, అందులో 21785.29 కేజీలు, 16.775 కేజీల యాసిష్ అయిల్ని సీజ్ చేయడంతో పాటు 859 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరంలో 248.94 ఎకరాలలో 11,68,100 ల గంజాయి మొక్కలని ధ్వంసం చేసినట్లు తెలిపారు. 10290.5 ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను రైతులకు కల్పించామన్నారు. ఈ సంవత్సరం లో ఐదుగురు మావోయిస్ట్ నేతలను, 21 మంది మిలిసియా సభ్యులని అరెస్ట్ చేసామన్నారు. 18 మంది మావోయిస్ట్ కొరియర్స్ పై బైండోవర్ కేసులని నమోదు చేసామన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం లో క్రైమ్ రేటు 9 శాతం తగ్గిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం లో సారా, అక్రమ మద్యం దారులపై 675 కేసులు నమోదు చేసి, 738 మందిని అరెస్ట్ చేసి వారి నుండి 11,422 లీటర్ల సారా సీజ్ చేసి, 1,71,620 లీటర్ల పులుపును ధ్వంసం చేశామని చెప్పారు. మానవ హత్యలు 3.3శాతం, రోడ్డు ప్రమాదాలు 17.9శాతం తగ్గాయన్నారు.67 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా. వాటిలో 35 కేసులు డిటెక్ట్ అయ్యి మరియు 33 మంది ముద్దాయిలను అరెస్ట్ వేసినట్లు తెలిపారు. 53 మంది గంజాయి ముద్దాయిలకు పీడీ యాక్ట్ విధించినట్లు తెలిపారు. 1500 మంది గిరిజనులకు అమృత జల ధార కార్యక్రమం ద్వారా నీటి సదుపాయం కల్పించినట్లు తెలిపారు. 9620 మంది గిరిజనులకు పరివర్తన కార్యక్రమం ద్వారా ఉచిత విత్తనాల పంపిణీ చేసామన్నారు. 450 మంది గిరిజనులకు గిరి కర్షక మిత్ర కింద ట్రాక్టర్లను సరఫరా చేస్తామని వెల్లడించారు.

పిఒకు ఘనంగా సత్కారం

ప్రజాశక్తి-పాడేరు- ఐటిడిఏ పిఒ వి.అభిషేక్‌ను రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. నూతన సబ్ కలెక్టర్గా పి.ధాత్రిరెడ్డి మూడు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఇన్చార్జి సబ్ కలెక్టర్, ఐ.టి.డి.ఏ పిఒ విధులు నిర్వహించారు. బుధవారం సబ్ కలెక్టర్‌గా విధుల నుండి రిలీవ్ అయ్యారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సబ్ కలెక్టర్ గా ఆయన చేసిన సేవలను ఏలువురు తహాశీల్దారులు కొనియాడారు.ఈ సందర్భంగా ఐటిడిఏ పిఒ అభిషేక్ మాట్లాడుతూ, అందరి సహాకారంతో సబ్‌కలెక్టర్‌గా సంతృప్తికర మైన సేవలు అందించానని చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పాడేరుకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి కృషి చేసానన్నారు. ఏజెన్సీలో కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగు పరచడానికి సెల్ టవర్ల నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ చేసానన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, 11 మండలాల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సబ్‌కలెక్టర్, అధికారులు



సాటుసారా తయారీ సామగ్రి, పులుపు ధ్వంసం చేస్తున్న పోలీసులు

నాటుసారా బట్టీలపై దాడులు

- 2వేల లీటర్ల బెల్లం పులుపు, సామగ్రి ధ్వంసం
- 20 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి- కొయ్యూరు

మండలంలోని మర్రిపాలెం, బొంకులపాలెం గ్రామాల శివారులలో నాటుసారా తయారీ బట్టీలపై శనివారం దాడులు నిర్వహించినట్లు కొయ్యూరు ఎస్సై రాజారావు తెలిపారు. తమకు ముందుగా అందిన సమాచారం మేరకు మండలంలోని సీఐ బాజీలాల్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బంది, మహిళా పోలీసులతో కలిసి ఆ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 2వేల లీటర్ల బెల్లం పులుపును, నాటుసారా తయారీ బట్టీలను, వంట సామాగ్రిని, నాటుసారా నిల్వ ఉంచే డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఘటనా స్థలంలో ఉన్న 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్కడ నాటుసారా తయారీకి పాల్పడుతున్న వారిని త్వరలోనే గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎవరైనా నాటుసారా తయారీ, క్రయ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టిడిపిలో 36 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-రంపచోడవరం

మండలంలోని బోలగొండ పంచాయితీ నిమ్మలపాలెం గ్రామానికి చెందిన 36 కుటుంబాలు శనివారం టిడిపిలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, సీతంశెట్టి వెంకటేశ్వరావు, చిన్నం బాబూరమేష్ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, అరకు పార్లమెంట్ ఎస్టి సెల్ అధ్యక్షులు కారం సింహాచలం, మాజీ సర్పంచ్ వై. నిరంజన్ దేవి, యూనిట్ ఇంఛార్జిలు కుంజం బాపన్న దొర, మడకం పండు దొర, బూత్ ఇన్చార్జి కోసు నాగన్న దొర, మడకం చిన్నాలు దొర, మాజీ సర్పంచ్ బుల్లమ్మ, సుంద్రు భాస్కరరావు, ప్రకాశరావు, కొటం చెల్లన్నదొర పాల్గొన్నారు.



టిడిపి కండువాలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, సీతంశెట్టి, బాబురమేష్

నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి

ఎఎస్‌పి జగదీష్



మాట్లాడుతున్న ఎఎస్‌పి జగదీష్

ప్రజాశక్తి-రంపచోడవరం

ఈ నెల 31న రాత్రి సమయంలో కొత్త సంవత్సర వేడుకల్లో ప్రజలు నియమ నిబంధనలు పాటించాలని రంపచోడవరం ఎఎస్‌పి జగదీష్ అడహళ్ళి అన్నారు. శనవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సబ్ డివిజన్ అంతటా ఈ నెల 31న రాత్రి పోలీసు బృందాలచే ముమ్మరంగా తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు. కొత్త సంవత్సర వేడుకల నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు/ మ్యూజిక్ సిస్టంలు ఉపయోగించడానికి ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో కేకులు కటింగ్‌పై నిషేధం ఉన్నట్లు చెప్పారు. వేడుకలలో భాగంగా అశ్లీల నృత్యాలు, అశ్లీల చర్యలు, సినిమాలకు అనుమతి లేదన్నారు. బాణసంచా, పేలుడు పదార్థాల కాల్చడానికి, డిజెలతో నృత్యాలు చేయడానికి అనుమతి లేదన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించినా, తాగి వాహనం నడిపినా, పేకాట ఆడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రార్థన మందిరాల నిర్వాహకులు ప్రార్థన మందిరాల వద్ద జనం గుమిగూడ కుండా తగు చర్యలు తీసుకోవాలని, నిర్ణిత సమయానికి ప్రార్థనలు ముగించుకోవాలని కోరారు. నూతన సంవత్సర వేడుకులకు హాజరయ్యే మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరంగా, దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పివిటిజి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటే సహించం

ప్రజాశక్తి -సీలేరు

పంపు స్టోరేజ్ ప్రాజెక్టు పేరు చెప్పి పివిటిజి గ్రామాల అభివృద్ధిని ఏపీ జెన్కో అధికారులు అడ్డుకుంటే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు హెచ్చరించారు. ఆయన స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడుతూ జీకే వీధి మండలం సీలేరు మేజర్ పంచాయతీ పరిధి టిఆర్సి సమీపంలో ఉన్న పార్వతి నగర్ గ్రామానికి సిసి రోడ్లు, జల్ జీవన పథకం ద్వారా మంచినీటి సౌకర్యం జిల్లా అధికారులు కల్పిస్తుంటే, ఏపీ జెన్కో అధికారులు స్థలం తమదని అడ్డుకోవడమేమిటిని ప్రశ్నించారు. పంపు స్టోరేజ్ నిర్మాణంలో నష్టపోయిన గిరిజనులకు ఆదుకోవలసిన జెన్‌కో అధికారులు, అభివృద్ధిని అడ్డుకోవడం దారుణమన్నారు. జెన్‌కో అధికారుల వైఖరి మారకుంటే గిరిజనలందరం ఏకమై పంపు స్టోరేజీ ప్రాజెక్టు పనులు అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం

పార్వతీ నగర్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణపై ఏపీ జెన్కో ఎస్ఈ సివిల్ కేకేవి. ప్రశాంత్ కుమార్‌ను ప్రజాశక్తి వివరణ కోరగా పార్వతి నగర్ సమీపంలో పంపు స్టోరేజీ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడానికి ఏపీ జెన్కో చర్యలు చేపడుతుందని తెలిపారు. పార్వతి నగర్ గ్రామానికి ప్రత్యామ్నాయంగా వేరొక చోట స్థలం ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు, ఏపీ జెన్కో ఉన్నతాధికారులు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పార్వతి నగర్ గ్రామానికి ఎటువంటి అన్యాయం జరగదని, ఇందులో ఎవరు అపోహలు చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. పంపు స్టోరేజ్ నిర్మాణ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తే నిధులు వృథా అవుతాయని ఉద్దేశంతో పనులు నిలుపుదల చేస్తే బాగుంటుందని చెప్పామని ప్రశాంత్ కుమార్ వెల్లడించారు.

జాతీయ రహదారి నిర్మాణంలో చేతివాటం

గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

ప్రజాశక్తి-అడ్డతీగల

మండల కేంద్రంలో జాతీయ రహదారి నిర్మాణం కొంతమందికి కల్పవృక్షంగా మారిందని, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాప్రతినిధుల చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేటమామిడి పంచాయతీలో ఏర్పాటు చేసిన చెత్త సేకరించే కేంద్రాలు జాతీయ రహదారిలో కొట్టుకుపోవడంతో, అవి కొంతమంది రాజకీయ నాయకులు జేబులు నింపుతున్నాయని పేర్కొన్నారు. వాటి నిర్మాణ పరికరాలను ఇష్టారాజ్యంగా దొంగిలిస్తున్నారని తెలిపారు. అయినా మండల స్థాయి అధికారులు, హైవే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చిన్న సన్న కారు రైతులపై వారు కన్నరజేసి వారి భూముల్లో ఉన విలువైన కలపను కూడా దొంగిలించిపోతున్నారని, దీనిపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి, నిర్బంధిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి చర్యలు ఎంత వరకు సమంజసమని లోతా రామారావు ప్రశ్నించారు. ఇప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పింఛను ఇప్పించండి మహాప్రభో..

ప్రజాశక్తి -అడ్డతీగల

తన భర్త చనిపోయి 15 సంవత్సరాలైందని, తనకు పింఛను ఇప్పించాలని అడ్డతీగల పంచాయితీ పరిధి అనిగేరు గ్రామానికి చెందిన కొండరెడ్డి తెగకు చెందిన లింగం చెన్నాలమ్మ విజ్ఞప్తి చేశారు. చెన్నాలమ్మ భర్త 15 ఏళ్ల క్రితం మృతి చెందగా, ఆమెకు డెత్ సర్టిఫికెట్ తీసుకోవాలని తెలియని నిస్సహాయ స్థితిలో ఉంది. దీంతో ఆమె వితంతు పింఛనుకు అర్హురాలు కాగా, నేటికీ పింఛను రాక ఏ ఆధారం లేక, ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతుంది. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి వెళ్లిన ప్రజాశక్తి విలేకరి వద్ద తన గోడు వినిపించుకుంది. ఆమె పరిస్థితిని ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లగా వారు విభిన్నమైన కారణాలు చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. గ్రామ స్థాయిలో సచివాలయ, వాలంటీరు వ్యవస్థలు ఏర్పాటై నాలుగేళ్ల గడుస్తున్నా చెన్నాలమ్మ సమస్యను వారు పట్టించుకోకపోవడం శోచనీయమం. ఇప్పటికైనా డివిజనల్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు స్పందించి చెన్నాలమ్మకు పింఛను ఇప్పించాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

కొమరం లక్ష్మీనారాయణకు నివాళి

ప్రజాశక్తి-కూనవరం

సిపిఎం నాయకులు, మాజీ ఎంపీపీ కొమరం లక్ష్మీ నారాయణ 12వ వర్ధంతి సందర్భంగా కూనవరం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి శనివారం సిపిఎం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య మాట్లాడుతూ కొమరం లక్ష్మీనారాయణ నిబద్ధతతో నిజాయితీగా పని చేశారని, రెండుసార్లు సర్పంచ్‌గా, ఒకసారి ఎంపిపిగా పని చేసి మండలాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. విద్య, వైద్యం, రోడ్లు, మంచినీటి సదుపాయం తదితర సమస్యల పరిష్కారానికి ఆయన పని చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, సిపిఎం నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, శీలం పిచ్చయ్య, షణ్ముకేశ్వరావు, ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నిలిచిన బిఎస్‌ఎన్‌ఎల్ సేవలు

ప్రజాశక్తి- కొయ్యూరు

కొయ్యూరు మండలంలో బీఎస్ఎన్ఎల్ సేవలు మూడు రోజులుగా నిలిచిపోయాయి. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చింతలపూడి సమీపంలో గోతులు తవ్వడంతో మూడు రోజుల క్రితం అండర్ గ్రౌండ్ కేబుల్ దెబ్బతింది. మూడు రోజులు గడుస్తున్నా నేటికీ దానిని సరిచేయలేదు. దీంతో బీఎస్ఎన్ఎల్ బ్రాడ్ బ్యాండ్ పనిచేయకపోవడడంతో బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, ఇతర అధికార కార్యాలయాల్లో నెట్ సేవలు నిలిచిపోయాయి. అత్యవసర సమాచారం పంపేందుకు అధికారులు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా సిగ్నల్స్ లేక పోవడంతో సెల్ వినియోగదారులు కూడా తీవ్ర అవస్థలు పడుతున్నారు. నెలలో కనీసం వారమైనా సేవలు నిలిచిపోతున్నాయని పలువురు చెబుతున్నారు.

'జగన్ పాలనకు చరమగీతం పాడాలి'

ప్రజాశక్తి-కొయ్యూరు

ఆదివాసీ ద్రోహి జగన్ పాలనకు షెడ్యూల్ ప్రాంత ప్రజలు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని టిడిపి పాడేరు నియోజకవర్గం ఎంవివి ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు శనివారం ఆయన నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు సంఘటితమై వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి మన హక్కులు జీవోల రక్షణ సాధనకై నడుం కట్టాలని పిలుపునిచ్చారు. బోయవాల్మీకి బొంత ఒరియాలను ఎస్టి జాబితాలో కలపడం, జిఒ 3, 1/70 చట్టం, పీసా చట్టం నిర్వీర్యం, పంచాయతీ నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు వంటి చర్యలతో ముఖ్యమంత్రి గిరిజనులకు తీరని ద్రోహం చేశారని తెలిపారు. గిరిజన హక్కులు, గిరిజనాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.



టిడిపి నేత ఎంవివి.ప్రసాద్

మతిస్థిమితం లేని గృహిణి అదృశ్యం

ప్రజాశక్తి -సీలేరు

జీకే వీధి మండలం, వంచల పంచాయతీ వీరవరం గ్రామానికి చెందిన వనపాల పార్వతమ్మ మతిస్థిమితం కోల్పోయి రెండు రోజుల నుంచి కనిపించడం లేదని ఆమె బంధువులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్వతమ్మ ఆచూకీ తెలిసిన వారు 9493055314, 7569517638 నెంబర్లకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.



పార్వతమ్మ



అవగాహన కల్పిస్తున్న ప్రాణాగ్రహి

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

ప్రజాశక్తి-పాడేరు: చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సమత డైరెక్టర్ (విశాఖపట్నం) సుశాంత్ ప్రాణాగ్రహి సూచించారు. పాడేరు ఏపీ ట్రైబల్ గురుకుల బాలికల జూనియర్ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో శనివారం సమత యూత్ క్లబ్-నైపుణ్యాల అభివృద్ధి అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెరుగుతున్న పోటీ తత్వానికి అనుగుణంగా సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యం అవసరం అన్నారు. రిసోర్స్ పర్సన్ బి.హరి వెంకట్ మాట్లాడుతూ, ఇప్పటి నుంచే సాఫ్ట్ స్కిల్స్ అలవార్చుకోవాలన్నారు. పబ్లిక్ స్పీకింగ్, గ్రూప్ చర్చల్లో పాల్గొవాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న దొన్నుదొర

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

- టిడిపి అరకు ఇన్‌చార్జి దొన్నుదొర

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి సివేరి దొన్ను దొర అన్నారు.శనివారం ఆయన నివాస గృహంలో స్థానిక విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. మేనిఫెస్టోలో హామీలు అమలు చేస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రచార ఆర్భాటం చేస్తున్నారని విమర్శించారు.అధికారంలో వచ్చిన వారం రోజుల్లోనే ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు.అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా జీతాలు పెంచుతామని చెప్పి ఆ హామీలు అమలు చేయలేదన్నారు. సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. గిరిజనులకు ఇల్ల పట్టాలు చేతుల్లో పెట్టి ఒక్క ఇంటిని కూడా నిర్మాణం చేయకుండా చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు.45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని చెప్పి వేలాది మంది పెన్షన్ రద్దు చేశారని ఆయన అన్నారు. గిరిజన యూనివర్సిటీ మంజూరై ఐదేళ్ల గడుస్తున్న అతి గతి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిలో కుమార్, టీడీపి మహిళ అరకు నియోజకవర్గ అధికార ప్రతినిధి కె.నీరజ. తరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలి

ప్రజాశక్తి-అరకులోయరూరల్: డిసెంబర్ 31, న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రుద్రా శేఖర్ సూచించారు. ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ప్రజలందరూ నూతన సంవత్సరం ఆనందంగా కుటుంబంతో ఇంటిలోనే జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి వేగంగా వాహనాలు నడిపి, విలువైన జీవితాన్ని బలి తీసుకోకూడదన్నారు. పెద్ద పెద్ద శబ్దాలతో డీజే సౌండ్ పాటలు పెట్టుకుని, బహిరంగంగా మద్యం సేవించి వేడుకలు జరుపుకోకూడదని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తేచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పివిటిజి గ్రామాల్లో సౌకర్యాలపై సర్వే

ప్రజాశక్తి - పాడేరు: ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకంతో ఆదివాసీ (పివిటిజి) గిరిజన గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందుతాయని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. మినుములూరు పంచాయతీ గుర్రగరువు ఆదివాసీ గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రధాన మంత్రి జన్ మన్ పథకం అవగాహన, లబ్ధిదారుల నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ నెల 30 వతేదీ నుండి జనవరి 16 వరకు పాడేరు ఐటిడిఏ పరిధిలో 1597 ఏవిటిజి గ్రామాలలో సమగ్రమైన సర్వే చేసి నమోదు చేయడం జరుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనపై నమోదు చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడానికి ప్రతిష్టాత్మకంగా పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి బి. బాబు, డిఆర్‌డిఏ పిడి వి.మురళి, ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, ఎంపిడిఓ నవీన్, ఎల్‌డి ఎం.రవితేజ, పి.ఎం.యు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, సిడిపి ఓ ఝాన్సీ, ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్మన్ కార్యక్రమంలో భాగంగా మండ లంలోని పీవీటీజీల గ్రామాల్లో సదుపాయల కల్పనకు వివరాలను సేకరించునున్నామని ఎంపీడీవో ఉషారాణి ప్రకటనలో శనివారం తెలిపారు. మండల వ్యాప్తంగా 71పీవీటీజీ గ్రామాలున్నాయని చెప్పారు. ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనతో పాటు అర్హులైన పీవీటీజీలకు నూతన గృహాల మంజూరు, ఆయుస్మాన్ భారత్, క్రెడిట్ కార్డులు అందించేందుకు వీలుగా వివరాలను సేకరిస్తామన్నారు. జనవరి 4 వరకు వెల్ఫేర్ అసిస్టెంట్లు, విఆర్వోలు, వాలంటీర్లతో వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని ఆమె తెలిపారు. తహసీల్దార్ నాగమ్మ, గృహ నిర్మాణశాఖ ఏఈ కష్ణారావు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో మండల విద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యాన మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నిరసన చేపట్టారు. ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాధ్ మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం, మెను చార్జీలు పెంచాలన్నారు.ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, ప్రతి నెల 5 లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ,యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని, లేకుంటే జనవరి 5న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.గురు, కె.గోపాల్, కె.పత్రో, డి.రామారావు, వి.మొస్య, జి.బోగ్మోతి, గిరిజన సంఘం నాయకులు పి.రామదాసు, జి.నారాయణ, జీన్నబందు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సర్పంచ్, ఈవో, నేతలు

ప్రజాశక్తి-అరకులోయ: ప్రజాశక్తి క్యాలెండర్‌ను శనివారం అరకులోయలో ఘనంగా ఆవిష్క రించారు. ఈ క్యాలెండర్‌ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేలి దాసు బాబు, పెదలబుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఏపీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, సిపిఎం మండల కార్యదర్శి కే రామారావు, వార్డు సభ్యుడు నాగరాజులు పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసు బాబు మాట్లాడుతూ, ప్రతి ఏడాది ప్రజాశక్తి క్యాలండర్ పాఠకులు, వినియోగదారులను విశేషంగా ఆకట్టు కుంటుందన్నారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల ఆదర అభిమానులు చూరగొంటున్న ప్రజాశక్తి భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు త్రినాథ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు అరికట్టాలి

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాంగి సోమన్న, టి.కృష్ణారావులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలపై రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా నిలుపుదల చేయలేదన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఆక్రమ నిర్మాణాలు రెవెన్యూ అధికారుల కనుసనల్లోనే జరుగు తున్నాయన్నారు. వీరి పోత్సాహంతోనే ఏకంగా శాశ్వత నిర్మాణాలు చేసుకుంటున్నారన్నారు. రెండు నెలల వ్యవధిలోనే బుడ్డెకు కొండమ్మ, దొడ్డి ప్రసాదు, ఆలీ, రమేష్ తదితర గిరిజనేతరులు శ్లాబ్లు వేసుకున్నారని, ఫిర్యాదు చేసినా ఎందుకు నిలుపుదల చేయలేదన్నారు



దుస్తులు అందిస్తున్న సర్పంచ్, సంస్థ ప్రతినిధులు

గిరిజనులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-అనంతగిరి: మదర్ తెరిసా సేవా సంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని టోకూరు, లింబగూడ, మూవ్వలస గిరిజనులకు సర్పంచ్ మొస్య, ఆ సంస్థ ప్రతినిధులు టి.ప్రసాద్ పట్నాయక్, సాయి, కిరణ్ రగ్గులు, దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మొస్య మాట్లాడుతూ, సేవా సంస్థలు ముందుకు వచ్చి పేద గిరిజనులకు రగులు, దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. గ్రామ పెద్దలు దున్ను, మల్లేశ్వరరావు పాల్గొన్నారు

నేడు రాత్రి వేళ తెరవనున్న మ్యూజియం

ప్రజాశక్తి- అరకులోయ : న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా డిసెంబర్ 31న అరకు వ్యాలీ ట్రైబల్ మ్యూజియం నందు రాత్రి వేళలో కూడా ట్రైబల్ మ్యూజియం తెరిచి ఉంచబడుతుందని మ్యూజియం మేనేజర్ మురళి తెలిపారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ఆధ్వర్యంలో వివిధ సంస్కతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అరకులోయకు వచ్చిన పర్యాటకులు ఈ కార్యక్రమాలను తిలకించి ఆస్వాదించాలన్నారు. ఈ అవకాశాన్ని పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సినిమాటోగ్రఫీ ఉల్లంఘనలపై ఫిర్యాదు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ నగరంలో సినీమాటోగ్రఫీ చట్టం ఉల్లంఘనలు యథేచ్ఛగా జరుగుతున్నాయని శనివారం జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్‌కు సెన్సార్ బోర్డు పూర్వ సభ్యులు నరవ ప్రకాశరావు ఫిర్యాదు చేశారు. ఎ సర్టిఫికెట్ ఉన్న చిత్రాలకు పెద్దలను మాత్రమే అనుమతించాల్సి ఉండగా, 18 ఏళ్ల లోపు వయసు కలిగిన వారిని కూడా నగరంలోని థియేటర్లు వారు అనుమతిస్తున్నారని చెప్పారు. ఏ సర్టిఫికెట్ ఉన్న చిత్రాలకు 18 ఏళ్లలోపు వయసు కలిగిన వారిని అనుమతించేది లేదని అందరికీ కనిపించేలా థియేటర్ల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జెసి ని కలిసిన వారిలో డాక్టర్ గణేశ్వర బాబ్జి ఉన్నారు.

గంటా శ్రీనివాసరావుతో వంశీకృష్ణ భేటీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ ఎంవిపి కాలనీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేనలో చేరిన తర్వాత మొదటిసారిగా శనివారం వారిరువురు కలిసి రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఇరుపార్టీల కలయిక వల్ల రాబోయే ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా సాగం, ఇతర అంశాలపై చర్చించారు.

జివిఎంసి అదనపు కమిషనర్ శ్రీనివాసరావుకు జాయింట్ డైరెక్టర్‌గా ప్రమోషన్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి అదనపు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ యాదగిరి శ్రీనివాసరావుకు రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ డైరెక్టర్ హోదాను కల్పిస్తూ రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావును మేయర్ హరి వెంకట కుమారి, కమిషనర్ సాయికాంత్ వర్మ, జివిఎంసి అధికారులు, ఉద్యోగులు అభినందించారు.

ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగేందుకే వైసిపిని వీడా : వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : తనకు ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగేందుకే వైసిపి నుంచి జనసేనలో చేరానని ఎమ్మెల్సీ వంశీకష్ణ శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. మేఘలయ హోటల్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను వైసిపి నుంచి ఒక్క రూపాయా కూడా తీసుకోకుండా సేవలందించానని చెప్పారు. రాజకీయాల కోసం 60 ఎకరాల భూమి, 10 సైట్లు అమ్ముకున్నానన్నారు. తన రాజకీయ భవిష్యత్తు నాశనం కావడానికి ఎంపీ ఎంవివి సత్యనారాయణ కారణమని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను ఓడించడమే తన లక్ష్యమన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



ప్రిన్సిపల్‌ను సత్కరిస్తున్న డాక్టర్ తనూజ

ప్రజాశక్తి- సీతమ్మధార: సీతంపేటలోని విటి హైస్కూల్ 77వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పూర్వవిద్యార్థులు ఈ వేడుకలో పాల్గొని, పాఠశాల ప్రిన్సిపల్ పిఎన్ రావును ంది. జిల్లా వినియోగదారుల న్యాయస్థానం న్యాయమూర్తి డాక్టర్ జి. తనూజ ఘనంగా సత్కరించారు. హిందు పత్రిక బ్యూరో చీఫ్ సుమిత్ భట్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి.భవాని ప్రసాద్ తదితర పూర్వ విద్యార్థులు మాట్లాడారు. అత్యున్నతస్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించి పాఠశాల కరస్పాండెంట్ రమణరావు, హెడ్ మిస్ట్రెస్ పి.లక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

డైట్‌లో ముగిసిన శిక్షణ



సర్టిఫికెట్లను అందజేస్తున్న డైట్ ప్రిన్సిపల్

ప్రజాశక్తి -భీమునిపట్నం : బాల్యం పాఠశాల ఉపాధ్యాయులకు పలు అంశాలపై స్థానిక ప్రభుత్వ డైట్‌లో రెండ్రోజుల పాటు జరిగిన శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్ మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో అంగన్వాడీ కేంద్రాల మాదిరిగా బాల్యం పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను బోధిస్తున్న ఉపాధ్యాయులు పిల్లల శారీరక, మానసిక భావోద్వేగ ఎదుగుదలకు తగిన విధంగా బోధన చేయాలని సూచించారు. ట్రైనింగ్ కో ఆర్డినేటర్ జి. రవి మాట్లాడుతూ, 30 ఏళ్ల నుంచి బాల్యం పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు శాస్త్రీయ శిక్షణ పూర్తి చేశారని, రానున్న రోజుల్లో ఆరు రోజుల పాటు ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. అధ్యాపకులు సోమయాజులు, హరిణి, మహాలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లలిత, హర్ధిని రిసోర్స్‌పర్సన్లుగా వ్యవహరించారు. డివైఇఒ ఎ గౌరీశంకరరావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు పాల్గొన్నారు

స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ బరిలోకి...

ప్రజాశక్తి పద్మనాభం : వచ్చే అసెంబ్లీ ఎన్నికలో స్వతంత్ర్య అభ్యర్థిగా తాను అసెంబ్లీ బరిలో పోటీ చేస్తానని నాగోవతి నాగమణి ప్రకటించారు. శనివారం పద్మనాభంలో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ, భీమిలిలో ఇన్నాళ్లుగా స్థానికేతరులే ఎమ్మెల్యేలుగా పోటీలో ఉండడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండా ఉందని, వారి స్వప్రయోజనాలే తప్ప నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేశారన్నారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న తాను పోటీలో నిలిచి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

పాడేరు వైద్య కళాశాలలో పోస్టులను

ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలతో భర్తీ చేయాలి



మాట్లాడుతున్న అనిల్

ప్రజాశక్తి-విఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు వైద్య కళాశాలలో భర్తీ చేయనున్న 264 ఉద్యోగాలను జిఒ నెంబర్ 68 ప్రకారంగా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ డిమాండ్ చేశారు. విఆర్.పురంలో మండలంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాడేరు వైద్య కళాశాలలో వివిధ స్థాయిల్లో 264 ఉద్యోగుల భర్తీకి ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి ఉందని తెలిపారు. ఈ మెడికల్ కాలేజ్ ఉన్నది పూర్తిగా ఐదవ షెడ్యూల్‌లో ఉన్న 1/70, పీసా, అటవీ హక్కుల చట్టం మొదలైన ప్రత్యేక చట్టాలు కలిగి ఉండే ప్రాంతమని, అందువల్ల ఈ ఉద్యోగాలను జనరల్ రిక్రూట్‌మెంట్ విధానంలో కాకుండా స్థానిక షెడ్యూల్ తెగల అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ 2023 చట్టం వల్ల ఆదివాసీ సమాజం తీవ్రంగా నష్టపోతుందని, అందువల్ల ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ

వైసిపి సభ రసాభాస!

సుబ్బారెడ్డి సాక్షిగా రెండుగా చీలిన గ్రూపులు
పోటాపోటీ నినాదాలతో హోరెత్తిన సభ
ఎమ్మెల్యే అభ్యర్థిగా చందును ప్రకటించిన వైవి



పోటాపోటీ నినాదాలతో వైసిపి సభలో గందరగోళం

ప్రజాశక్తి -గాజువాక : స్థానిక టిఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో వైసిపి ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి.సుబ్బారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం రసాభాసగా సాగింది. ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కొత్త సమన్వయకర్త ఉరుకుటి చందు వర్గాలు బలప్రదర్శనకు ఈ సమావేశం వేదిక కాగా, వారి అనుకూలురు రెండు గ్రూపులుగా చీలిపోయి పెద్దఎత్తున నినాదాలు చేయడంతో సభాప్రాంగణం హోరెత్తింది. వైవి.సుబ్బారెడ్డి సమావేశానికి రాకముందు ఎవరికి వారే జై నాగిరెడ్డి, జై చందు అంటూ పోటాపోటీగా దాదాపు రెండుగంటల పాటు నినాదాలు చేయగా, సుబ్బారెడ్డి వచ్చిన తర్వాత మరింత తీవ్రమైంది. వైవి.సుబ్బారెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి వర్గీయులు, తిప్పలకు మళ్లీ టిక్కెట్ కేటాయించకపోతే వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓడిస్తామని ఎమ్మెల్యేకు మద్దతుగా ఆ పార్టీ నేత రోజారాణి, 75వ వార్డు వైసిపి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డితో పాటు కొంతమంది కార్యకర్తలు నినాదాలు చేశారు. దీనికి కౌంటర్‌గా చందు వర్గయులు కూడా పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మెజార్టీ కార్పొరేటర్ల అభిప్రాయాలను తెలుసుకోవాలని సమన్వయకర్త సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే నాగిరెడ్డి సూచించినప్పటికీ, వైవీ ఆ మాటలను లెక్కచేయలేదు.రెండుగంటలకు పైగా రెండు వర్గీయుల పోటాపోటీ నినాదాలతో సభ గందరగోళంగా మారగా, పోలీసులు జోక్యం చేసుకుని శాంతింపచేయాల్సి వచ్చింది.

గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి చందు.

పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగిన తర్వాత వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సామాజిక సమీకరణలు, పలు సర్వేలను చేయించిన ముఖ్యమంత్రి జగన్, గాజువాక సమన్వయకర్తగా ఉరుకూటి చందును నియమించారని, అతనే ఎమ్మెల్యే అభ్యర్థి అంటూ సభలో ప్రకటించారు. కార్యకర్తలు అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానన్నారు. నాగిరెడ్డికి ఎమ్మెల్సీ సీటు ఇస్తామని, ఆయన అడుగుజాడల్లోనే కొత్త సమన్వయకర్త చందు పనిచేస్తారని వెల్లడించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి అభిప్రాయం మేరకే కొత్త అభ్యర్థిని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కాగా గాజువాక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుకు నియోజకవర్గంలోని ఒక వైసిపి కార్పొరేటర్ మినహా మిగతా కార్పొరేటర్లందరూ బాసటగా నిలిచారు.

సిఎం జగన్ ప్రధాన హామీలన్నీ హుళక్కే

ప్రజాశక్తి- గోపాలపట్నం : సిఎం జగన్ పాదయాత్రలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధానహామీల్లో మెజార్టీ అమలులో విఫలమయ్యారని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆరోపించారు. శనివారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, మద్యనిషేదం, పేదలకు పక్కాఇళ్లు, పోలవరంప్రాజెక్టు, ఏటా రెండు లక్షల ఉద్యోగాలకు జాబ్ కేలెండర్, ఉద్యోగ, ఉపాధ్యాయుల సిపిఎస్ రద్దు, ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ధరకే పెట్రోల్ డీజిల్, ఇలా అనేక ప్రధానహామీలేవీ అమలు చేయలేదన్నారు. టిడిపి పాలనలో ఉద్యోగులకు ఒకటో తారీఖున ఇచ్చిన వేతనాలు నెలాఖరుకు కూడా ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. మూడు రాజధానుల పేరుతో విశాఖ నగరాన్ని ధ్వంసం చేశారన్నారు. అనంతరం జగన్ హామీలు 85పర్సంట్ ఫెయిల్ పేరుతో ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు



85పర్సంట్ ఫెయిల్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

కారును ఢీకొన్న భారీ గ్రానైట్ లారీ



ప్రమాదానికి కారణమైన గ్రానైట్ లారీ, కల్వర్టుపై వేలాడుతున్నట్లు ఉండిపోయిన కారు

ప్రజాశక్తి- చింతూరు: మండలంలోని ఆంధ్ర-ఒరిస్సా రహదారిపైలో కల్లేరు గ్రామపంచాయతీ పరిధిలో మలుపు వద్ద శనివారం తెల్లవారుజామున ఒరిస్సా రాష్ట్రం నుండి గ్రానైట్ లోడుతో వస్తున్న భారీ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. దీంతో కారు ఎగిరిపడి కల్వర్టుపై పడింది. ఈ ప్రమాదంలో కల్వర్టుపై రెండు చక్రాలతో గాల్లో తేలియాడుతూ అలాగే కారు ఉండిపోయింది. కారు కిందన పడి ఉంటే ఘోరమే జరిగి ఉండేది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు గాయాలు కావడంతో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. దట్టమైన పొగ మంచు కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని పలువురు చెబుతున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మేయర్, కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 49వ వార్డులో రూ.1.12 కోట్లతో బిటి రోడ్లు, డ్రైనేజీ, కాలువలు, సుదర్శన్, ప్రశాంతిపార్కుల అభివృద్ధి పనులకు మురళీనగర్, సుదర్శన్ పార్క్ వద్ద గా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి , ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్, జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, జివిఎంసి డిఇఇ భరణి, డైరెక్టర్లు యన్.రవికుమార్, ఐ.రవికుమార్, ఎం.లక్ష్మి, వార్డు నాయకులు జి.వెంకటరావు, సి.హెచ్ శ్రీను, ఎం.హరి, చంద్రశేఖర్, చంద్రమౌళి, ఢిల్లీరావు, ఆదిరెడ్డి శ్రీను, షేక్ మస్తాన్, సరస్వతి, శకుంతల, మంగ, అప్పలనాయుడు, శంకరరావు, శంకర్, శివరాం ప్రసాద్, రాము,ెహమాన్, త్రినాధ్, కన్నయ్య, రమేష్, కిషోర్, దేముడు, నజీర్, బి అప్పారావు, ఎం.సునీల్, ఆదిరెడ్డి అప్పారావు, సబ్బవరపు శ్రీను,పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై న్యాయ అవగాహన

ప్రజాశక్తి -విశాఖ లీగల్ : జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం న్యాయసేవాసదన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవి.శేషమ్మ పాల్గొని, హ్యూమన్ ట్రాఫికింగ్ నిరోధక చట్టం, శిక్షాస్మృతిలోని నిబంధలను వివరించారు. కార్యక్రమంలో డిఎస్‌పి మళ్ల మల్లేశ్వరరావు, దిశ పోలీస్‌స్టేషన్ సిఐ జి.నిర్మల, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎస్.మోహనలక్ష్మి మాట్లాడారు. సంబంధిత పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.